ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 083 శుక్రవారం 09-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంత్రి వివేక్ వెంకటస్వామి భారీ ధర్నా

చీఫ్ ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్





పల్లెసమయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి తెలంగాణ రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఓట్ల తొలగింపు ప్రక్రియలో జరిగిన అవకతవ కలకు బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వెంటనే రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. పాత బస్టాండ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ కింద ధర్నాలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి, కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు యూత్, మహిళా మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలోపాల్గొన్నారు.

విద్యుత్ ట్రూ-అప్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించాలి..

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్



రాష్ట్రంలోని సామాన్య, మధ్య తరగతి ప్రజలపై, చిన్న వ్యాపారాలపై రాష్ట్ర ప్రభుత్వం మరోసారి విద్యుత్ భారాన్ని మోపేందుకు సిద్ధమవడం అత్యంత దుర్మార్గం, గర్హనీయం ఇని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు.గురువారం హనుమకొండ బాలసము ద్రంలోని జిల్లా కార్యాలయంలో సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి అనుమతితో నవంబర్ నెల నుంచి విద్యుత్ బిల్లులపై ట్రూ-అప్ ఛార్జీల పేరుతో రూ. 5,420 కోట్లకు పైగా అదనపు వడ్డనకు రంగం సిద్ధం చేయడం ప్రజల నడ్డి విరవడమే అవుతుందని తెలిపారు.గత సంవత్సరాల విద్యుత్ కొనుగోలు వ్యయాలు, ఆదాయ లోటు సాకులతో గృహ, వాణిజ్య వినియోగదారులపై యూనిట్‌కు నవంబర్‌లో 30 పైసలు, డిసెంబర్ నుంచి 50 పైసల చొప్పున అదనపు భారం మోపడం సరికాదని, ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలతో అల్లాడిపోతున్న సామాన్య లకు ఈ కరెంట్ ఛార్జీల వాత మరింత భారంగా మారుతుంద న్నారు.

ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపే ఈ అదనపు ట్రూ-అప్ ఛార్జీల ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే బేషరతుగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డిస్కంల నిర్వహణ లోపాలు, కొనుగోలు వ్యయాల భారాన్ని ప్రజలపై రుద్దకుండా, ప్రభుత్వమే ఆ బకాయిలను పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్న గృహ వినియోగదారులకు, చిన్న వ్యాపారాలకు విద్యుత్ రంగంలో ఊరటనిచ్చే చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని వెనక్కిసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలను, వినియోగదారులను కలుపుకొని తీవ్రమైన ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదు నూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణా కర్, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక..



ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

క్రీడలను వార్షిక ప్రణాళికలో భాగం చేయాలని తద్వారా విద్యార్థులకు ఉత్సాహం కలుగుతుందని మరియు సాధించడానికి సైతం ఆస క్తిని ప్రదర్శిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.

స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. ఫుట్బాల్ యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ఇటీవల కాలంలో గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియంలో నిర్వహించిన ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులు

ఈ నెల 12, 13 ఉ 14 హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ స్కూల్లో నిర్వ హించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనరని చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలలోనూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షిస్తూ విజేత లందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

(శ్రీహరి, ప్రత్యక్ష సాక్షి, వేములవాడ)



వేములవాడ డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా విజయం సాధించిన సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్‌ను వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, జిల్లా కాంగ్రెస్ ఉ పాధ్యక్షులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు గౌడ్, నాయకులు పోంచెట్టి శంకర్, దూలం భూమేష్ గౌడ్, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, దండుగుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అణగారిన ప్రజల ఆశయాలకు ప్రతీక "చే" గువేరా

విప్లవానికి ప్రతీక... "చే" గువేరా గాథ

అక్టోబర్ 9...విప్లవ యోధుడు చే గువేరా వర్ధంతి



చరిత్రలో కొందరు వ్యక్తులు కాలానికి అతీతంగా నిలుస్తారు. వారి ఆలోచనలు, త్యాగాలు, ఉద్యమాలు తరతరాలను ప్రేరేపిస్తాయి. అటువంటి అజరామరమైన విప్లవ నాయకుల్లో ఒకరు ఎర్నెస్టో "చే" గువేరా --- లాటిన్ అమెరికా ఖండానికే కాకుండా, ప్రపంచంలోని అణగారిన ప్రజల ఆశయాలకు ప్రతీకగా నిలిచిన మహా యోధుడు. 1928 జూన్ 14న అర్జెంటీనాలోని రోసారియో పట్టణంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఎర్నెస్టో గువేరా డే లా సెర్నా చిన్నప్పటి నుంచే మేధావి, సంకల్పశక్తి కలవాడు. బాల్యంలో ఆస్తమా అనే దీర్ఘవ్యాధితో బాధపడినా, తన ధైర్యం, పట్టుదలతో దానిని అధిగమించాడు. వైద్యవిద్యను అభ్యసించిన ఆయన బ్యూనస్ ఎయిర్స్ విశ్వవిద్యాలయం నుండి 1953లో వైద్య పట్టా పొందాడు. మొదట మానవ సేవ ధ్యేయంగా వైద్యవృత్తి ద్వారా సమాజానికి సేవ చేయాలనుకున్న ఆయన, లాటిన్ అమెరికా పర్యటనల్లో పేదరికం, అన్యాయం, సామాజిక అసమానత, అమెరికా సామ్రాజ్యవాదం ఆధిపత్యం వంటి వాస్తవాలను ప్రత్యక్షంగా చూశాడు. ఈ అనుభవాలే ఆయన హృదయంలో విప్లవ జ్వాలలు రగిలించాయి. 1951--52లో తన స్నేహితుడు ఆల్బర్టో గ్రానాడోతో కలిసి మోటార్ సైకిల్‌పై దక్షిణ అమెరికా అంతటా చేసిన విస్తృత పర్యటన ఆయన జీవితానికి మలుపు తెచ్చింది. పెరూ, చిలీ, బొలీవియా, కొలంబియా వంటి దేశాల్లోని పేద ప్రజల దుస్థితిని గమనించి ఆయన మనసు మెలికలు తిరిగింది. ఈ అనుభవాలను ఆయన "ది మోటార్ సైకిల్ డైరీస్" అనే పుస్తకంలో అద్భుతంగా రాశాడు. ఆ యాత్ర ఆయనను ఒక వైద్యుడి నుండి ఒక విప్లవ యోధుడిగా మలచింది.

1954లో గ్వాటెమాలాలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని అమెరికా మద్దతుతో కూలదోయడాన్ని చూసినప్పుడు ఆయనలో పెట్టుబడిదారీ వ్యవస్థపై వ్యతిరేకత మరింత పెరిగింది. మెక్సికోలో 1955లో ఫిడెల్ కాస్ట్రో మరియు రౌల్ కాస్ట్రోలను కలవడం ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. కాస్ట్రో నేతృత్వంలోని "జులై 26 ఉద్యమం"లో చేరి క్యూబాలోని నియంత ఫుల్జెన్సియో బాటిస్టా ప్రభుత్వాన్ని కూలదోయడానికి గెరిల్లా యుద్ధంలో పాల్గొన్నాడు. మొదట వైద్యుడిగా, తర్వాత ధైర్యవంతమైన కమాండర్‌గా ఎదిగి "చే" అనే ముద్రను సంపాదించాడు --- ఇది అర్జెంటీనా భాషలో "స్నేహితుడు" అనే అర్థమున్న పదం. 1956 నుండి 1959 వరకు సాగిన క్యూబా విప్లవ యుద్ధంలో చేగువేరా కీలక పాత్ర పోషించాడు. ఆయన వ్యూహాలు, క్రమశిక్షణ, త్యాగం విప్లవ విజయానికి దోహద పడ్డాయి. ముఖ్యంగా సాంటా క్లారా నగరాన్ని స్వాధీనం చేసుకోవడం బాటిస్టా పరాభవానికి ప్రధాన కారణమైంది. 1959 జనవరి 1న ఫిడెల్ కాస్ట్రో హవానాలో అధికారాన్ని చేపట్టగా, చేగువేరా క్యూబా ప్రభుత్వంలో ప్రధాన నాయకుడిగా ఎదిగాడు. ఆయన క్యూబా జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా, తరువాత పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. క్యూబాను సామాజిక సమానత్వం, ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకెళ్లడానికి పలు సంస్కరణలు అమలు చేశాడు. అక్షరాస్యత ఉద్యమాన్ని నడిపించి, భూ సంస్కరణలను ప్రోత్సహించి, పేదలకు గౌరవప్రద జీవనం అందించేందుకు కృషి చేశాడు.

1959 జూలైలో ఆయన భారతదేశం సహా అనేక దేశాలను సందర్శించి సోషలిజం పట్ల అవగాహనను పెంపొందించాడు. ఆయన "నూతన మానవుడు" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు --- భౌతిక సంపదల కన్నా నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే సమాజం ఏర్పడాలన్నది ఆయన కల. అధికారంలో ఉన్నా ఆయన మనసు విప్లవంలోనే మునిగిపోయి ఉండేది. క్యూబా స్వాతంత్ర్యం సాధించిన తరువాత కూడా లాటిన్ అమెరికా అంతటా ప్రజల విముక్తి కోసం పోరాటం కొనసాగించాలని ఆయన నిర్ణయించు కున్నాడు. 1965లో ఆయన క్యూబాను విడిచి ఆఫ్రికాలోని కాంగోలో విప్లవ ఉద్యమానికి పూనుకున్నాడు. అయితే అక్కడి పరిస్థితులు అనుకూలంగా లేక ఆ యత్నం విఫలమైంది. అయినప్పటికీ ఆయన వెనుదిరగ లేదు. 1966లో ఆయన రహస్యంగా బొలీవియాకు వెళ్లి అక్కడ గెరిల్లా యుద్ధం ప్రారంభించాడు. బొలీవియాలో పీడిత రైతులను చైతన్య పరిచి కొత్త విప్లవాన్ని సృష్టించాలని ప్రయత్నించాడు. కాని స్థానిక మద్దతు లభించక పోవడంతో యుద్ధం కష్టాల్లో పడింది. చివరికి అమెరికా సిఐఎ మద్దతు పొందిన బొలీవియన్ సైన్యం చేత ఆయన 1967 అక్టోబర్ 8న పట్టుబడ్డాడు. అక్టోబర్ 9న లా హిగురా అనే గ్రామంలో ఆయన్ని కాల్చిచంపారు.

మరణం ఆయన ఆలోచనలను చంపలేదు; విప్లవానికి కొత్త జీవం పోశింది. ఆయన చివరి మాటలు --- "నేను చనిపోతున్నాను, కానీ విప్లవం చనిపోదు" --- ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. విప్లవం, మానవతా భావం, సమానత్వం ఆయన ఆత్మలో పులకరించిన మూడు మూలస్తంభాలు. "ప్రపంచంలో ఎక్కడైనా అన్యాయం జరుగుతుంటే, అది ఎక్కడైనా ఉన్న న్యాయానికి ముప్పు" అనే ఆయన మాట నేటికీ సామాజిక చైతన్యానికి మార్గదర్శకం. అలాగే "నిజమైన విప్లవకారుడు గొప్ప ప్రేమతో నిండిన మనసు కలవాడు" అనే ఆయన వాక్యం యువతకు ప్రేరణగా నిలిచింది. చే గువేరా కేవలం ఒక విప్లవ నాయకుడు కాదు; ఆయన ఒక ఆలోచన, ఒక స్ఫూర్తి, ఒక ఉద్యమం. ఆయన ముఖచిత్రం --- బెరెట్ ధరించిన, ధైర్యవంతమైన చూపుతో ఉన్న ఆ చిత్రం --- ప్రపంచవ్యాప్తంగా తిరుగుబాటు, ధైర్యం, సమానత్వం, న్యాయానికి చిహ్నమైంది. ఆయన జీవితాన్ని ఆధారంగా తీసుకుని రూపొందించిన The Motorcycle Diaries, Che Part One, Che Part Two వంటి సినిమాలు ఆయన సిద్ధాంతాలను ప్రపంచానికి పరిచయం చేశాయి. చే గువేరా జీవితమే విప్లవానికి పాఠశాల. ఆయన త్యాగం ప్రపంచంలోని అణగారిన, నిరుపేద, సామాజిక న్యాయం కోసం పోరాడే ప్రతి మనిషిలో శాశ్వతంగా ప్రేరణగా వెలుగుతోంది. ఆయనను బుల్లెట్లతో హతమార్చినా, ఆయన ఆలోచనలను చంపలేకపోయారు. విప్లవం ఆయన రక్తంలో రాసిన శాశ్వత గాథగా మిగిలిపోయింది.

సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి

బాలసదనం నూతన భవనాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలి : కలెక్టర్



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన బాలసదనం నూతన భవనాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. భవనానికి కాంపౌండ్ వాల్, విద్యుత్, తాగునీరు, ఇతర అవసరమైన మౌలిక వసతులను కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలో ఉన్న బాలసదనం భవనాన్ని గురువారం సాయంత్రం కలెక్టర్ సందర్శించారు. బాలసదనం నిర్వహణ, అందుతున్న సేవలు, మౌలిక వసతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న శిశుగృహ కేంద్రాన్ని పరిశీలించారు.

అన్ని వసతులు కల్పించాలి.. పక్కనే ఉన్న నూతన భవనాన్ని పరిశీలించిన కలెక్టర్.. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, కాంపౌండ్ వాల్ తదితర సౌకర్యాలు కల్పించి భవనాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. చిన్నారులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

చిన్నారుల సంరక్షణకు ప్రాధాన్యం.. శిశుగృహంలోని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్నారుల ఆలనాపాలనను జాగ్రత్తగా పర్యవేక్షించాలని, వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. చిన్నారుల దత్తతకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారులను ఆదేశించారు. చిన్నారులతో కొద్దిసేపు కలెక్టర్.. శిశుగృహాన్ని సందర్శించిన కలెక్టర్ చిత్రా మిశ్రా చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. కొద్దిసేపు వారితో గడిపిన ఆమె.. చిన్నారులను దగ్గరకు తీసుకుని ప్రేమగా మాట్లాడారు. కొందరిని ఒడిలో కూర్చోబెట్టుకుని వారి ఆలనాపాలన, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఐడీఓసీలోకి సంక్షేమ కార్యాలయం.. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, చైల్డ్ ప్రొటెక్షన్ వింగ్ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. ఆయా కార్యాలయాల పనితీరు, చేపడుతున్న కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సత్వరమే ఐడీఓసీ భవనంలోకి తరలించాలని ఆదేశించారు. చైల్డ్ ప్రొడక్షన్ వింగ్స్ ను కొత్త బాలసాధనం కేంద్రంలోకి తరలించాలన్నారు. ప్రజలకు, చిన్నారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి ఏం. సరస్వతి, డీసీపీఓ పర్వీన్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్..

కిషన్, ప్రత్యక్ష సాక్షి, కాళేశ్వరం



కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్ వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో తరచుగా నమోదయ్యే నేరాలు, గ్రామాల పరిస్థితి, శాంతిభద్రతలు, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీట్లో ఉన్న వ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించిన ఎస్పీ,గారు రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని పోలీస్‌స్టేషన్ కావడంతో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రెండోసారి మంథని మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా పర్వవేన మోహన్ యాదవ్..

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



మంథని మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా పర్వవేన మోహన్ యాదవ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంథని పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల యాదవ సంఘం సమావేశంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంజన సందనవేన రాజేందర్ యాదవ్, జిల్లా నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, పర్వవేన బకన్న య్య యాదవ్, ఉడుత పర్వతాలు యాదవ్ తదితరులు మోహన్ యాదవ్‌కు అభినందనలు తెలిపారు. యాదవ సంఘం బలోపేతానికి, సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. రెండోసారి తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులు, సభ్యులకు మోహన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పి మోహన్ యాదవ్

వైరాగ్యంకు ఘన సన్మానం..



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

గత 13 సంవత్సరాలుగా సాహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తూ శతాధిక గ్రంథాలను ప్రచురించిన కరీంనగర్ కు చెందిన వైరాగ్యం ప్రభాకర్ ను కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సరస్వతి గారి అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే వైరాగ్యం ప్రభాకర్ ని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. జిల్లాకు చెందిన కవి రచయిత విమర్శకులు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు వైరాగ్యం ప్రభాకర్ సాహిత్య రంగంలో శతాధిక గ్రంథకర్తగా , ఎంతో మంది కవులను ప్రోత్సహిస్తూ,అర్ధ శతాధిక పుస్తకావిష్కరణ సభలను నిర్వహిస్తూ సామాజిక కోణంలో చేస్తున్న కృషిని గుర్తించి అక్టోబర్ 1న, హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్రస్థాయి పురస్కారాన్ని దివ్యాంగులు వయవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం వైరాగ్యం ప్రభాకర్ ను అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ కు చెందిన సాహితీవేత్తలు కళాకారులు సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు కవులు ప్రభాకర్ ను అభినందించారు.

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను టార్గెట్ చేసి తొలగించారు..

సెక్షన్ 16ను కేంద్ర ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలి. టీపిసీసీ కాంగ్రెస్ సీనియర్ నేత.. డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల

సాయి...ప్రత్యక్ష సాక్షి, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సీనియర్ నేత డా. పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం అధికారిక విధుల్లో చేసిన చర్యలకు సివిల్, క్రిమినల్ ప్రొసీడింగ్స్ నుంచి రక్షణ కల్పించే సెక్షన్ 16ను కేంద్ర ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు.బీజేపీ మళ్లీ అధికారం లోకి రావాలనే ఉద్దేశంతోనే ఎన్నికల సంఘానికి విస్తృత రక్షణ కల్పించే సెక్షన్ 16ను తీసు కొచ్చిందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నా యని , సుమారు 13 కోట్ల ఓట్లు డ్రాఫ్ట్ జాబితాలో చోటు కోల్పోయా యి అని డా. రామకృష్ణ అన్నారు. ఈ నిబంధన వల్ల ఎన్నికల సంఘం అధికారులపై జవాబుదారీ తనం తగ్గకూడదని, ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు పారదర్శకమైన న్యాయపరమైన పరిశీలనకు అవకాశం ఉండాలని కోరారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డా. రామకృష్ణ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఎలాంటి అనుమానాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్ల హక్కులను కాపాడేందుకు పారదర్శకమైన విధానం ఉండాలని డిమాండ్ చేశారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి

కిషన్, ప్రత్యక్ష సాక్షి, కాళేశ్వరం



బతుకమ్మ పండుగను ప్రశాంతమైన వాతావర ణంలో, ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ శాఖ సూచ నలు పాటించాలని మహా దేవపూర్ సిఐ సూచించారు. ప్రకటన విడుదల చేశారు. బతుక మ్మ కార్యక్రమానికి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచా రం అందించి, అవసరమైన అనుమతులు/సూచనలు తీసుకోవాలి. ప్రధాన రహ దారులు, కూడళ్లలో రాకపోకలకు అంతరాయం కలిగించే విధంగా బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహించ రాదన్నారు. బతుకమ్మ పండుగను అందరూ ఆనందంగా, సురక్షితంగా మరియు ప్రశాంతంగా జరుపు కోవడానికి నిర్వాహకులు, యువత మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని మహాదేవపూర్ సి ఐ కోరారు.

పరిశుభ్రతపై నిర్లక్ష్యం తగదు : మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



(శ్రీహరి, ప్రత్యక్ష సాక్షి, వేములవాడ)

వేములవాడ పట్టణంలోని 26వ వార్డులో మున్సిపల్ అధికారులు, సిబ్బంది చేపట్టిన సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ మామిండ్ల అమర్శ లక్ష్మి రాజం తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వీధులు, మురికికాల్వల్లో జరుగుతున్న శుభ్రత పనులను పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణ పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని చైర్మన్ ఆదేశించారు. డ్రైనేజీలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి స్పష్టం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని, చెత్తను రోడ్లపై పడేయకుండా తడి, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపాలిటీ స్వచ్ఛ ఆటోలకు అందించి సిబ్బందికి సహకరించాలని కోరారు. మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యవంతమైన పట్టణాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు : అటవీశాఖ రేంజ్ అధికారి భూమేష్

దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్



ప్రకృతిలో మమేకమై స్వేచ్ఛగా వన్యప్రాణులు తిరుగుతూ ఉంటే చూసి ఆనందించే దృఢ సంకల్పము మానవుల్లో పెంపొందాలని వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలలో భాగంగా అటవీశాఖ రేంజ్ అధికారి భూమేష్ తెలియజేశారు. మల్లాపూర్ మండల కేంద్రంలో అటవీ శాఖ సిబ్బందితో ర్యాలీ నిర్వహించి విద్యార్థులు వన్యప్రాణుల సంరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు డిప్యూటీ రేంజ్ అధికారి పద్మ, సెక్షన్ అధికారి గంగారం ,బీట్ ఆఫీసర్లు సత్తార్, ఇలియాస్, అటవీశాఖ సిబ్బంది, విద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు.

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కృషితో సత్తక్కపల్లి అంగన్‌వాడీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం సత్తక్కపల్లి గ్రామస్థులు అంగన్‌వాడీ భవనం అవసరాన్ని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా వారి అభ్యర్థనను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించారు ఎమ్మెల్యే కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ గారి కృషితో సత్తక్కపల్లి గ్రామానికి అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ 12 లక్షలు మంజూరు కావడంతో గురువారం సత్తక్కపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూహాఎమ్మెల్యే సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అధికారిక ఉత్తర్వుల ప్రకారం మెట్‌పల్లి మండలం సత్తక్కపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మొత్తం రూ 12 లక్షలు మంజూరు అయ్యాయి సత్తక్కపల్లి గ్రామస్థులు తెలిపారు.

మంథనిలో ఘనంగా ముగిసిన బొడ్డెమ్మ సంబరాలు..



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని 13 వాడలో గత తొమ్మిది రోజులు చిన్న పెద్ద అందరూ కలిసి సంప్రదాయ దుస్తులతో బొడ్డెమ్మను అలంకరించి చప్పట్ల కోలాటాలతో బొడ్డెమ్మ బతుకమ్మ పాటలతో డిజె సౌండ్ పాటలతో అంగరంగ వైభవంగా గత తొమ్మిది రోజులు ఉత్సాహంగా జరుపుకున్నారు..

గురువారం రోజు చివరిగా బొడ్డెమ్మను మంథనిలో తమ్మి చెరువు మరి కొంతమంది రావుల చెరువు లో నిమజ్జనం చేస్తారు అందులో భాగంగానే రెడ్డి సంక్షేమ సంఘం మహిళలు వేరే వేరే ప్రాంతంలో నుంచి సొంత ఊరైన మంథని కి వచ్చి పిల్లాపాపలతో వైభవచంగా ఆడుకున్న మంథని ఆడపడుచులు

మంథని నూతన మున్సిపల్ కార్యాలయ పనులను పరిశీలించిన చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్..

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న నూతన మున్సిపల్ కార్యాలయ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పాలక వర్గ సభ్యులు మరియు స్ .సంపత్ రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ) వి.నరసింహ స్వామి డిప్యూటీ ఇంజనీర్ (డి ఈ) ఎన్.మనోహర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మౌనిక అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ) ఈ తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా చైర్మన్, ఒడ్నాల శ్రీనివాస్,మాట్లాడుతూ నూతన మంథని మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, అతి త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చైర్మన్ తెలిపారు. నూతన మున్సిపల్ కార్యాలయంతో పాటు 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, 90 అడుగుల రోడ్డు విస్తరణ వంటి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

అదేవిధంగా గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్ల అభివృద్ధి, ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. మంథని పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ఒక సంవత్సరం లోపు ప్రధాన అభివృద్ధి పనులను పూర్తి చేసి మంథనిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, పెంటరి రాజు,నాయకులు లైశెట్టి రాజు , మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఎంసీ చైర్మన్ జన్మదిన వేడుకలు..

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పెగడపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదారి తిరుపతి మరియు ఇతర నాయకులు పాల్గొని కేక్ కటింగ్ చేయడం జరిగింది అనంతరం చైర్మన్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం మరియు తనను నమ్మిన కార్యకర్తల కోసం మరియు ప్రజల కోసం తన సేవలను అందిస్తానని తెలియజేయడం జరిగింది

మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వీటిని కలిపి తాగండి..



రోజూ చాలా మంది ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి మళ్లీ రాత్రి నిద్రించే వరకు కూడా టీ లేదా కాఫీలను తెగ తాగేస్తుంటారు. అయితే టీ, కాఫీలను మోతాదులో తాగితే ఆరోగ్యకరమే అయినప్పటికీ వీటిని మరీ అతిగా సేవిస్తే మాత్రం ఆరోగ్యానికి హాని జరుగుతుంది. టీ, కాఫీలను అతిగా సేవించడం వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయి. అయితే ఇలా జరగకుండా టీ, కాఫీలను తాగాలంటే మీరు రోజూ తాగే వాటిలో పలు మసాలా దినుసులను కలుపుకోవాలి. ఇవి మన వంట ఇంట్లోనే ఉంటాయి. మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలలో ఈ మసాలా పదార్థాలను కలిపి తాగితే రుచికి రుచి లభించడంతోపాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ఈ మసాలా పదార్థాలను టీ లేదా కాఫీలలో కలపడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఆరోగ్యంగా కూడా సరిగ్గా ఉంటుంది.

అల్లం, దాల్చిన చెక్క..: మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలో అల్లం కలిపి తాగండి. అల్లాన్ని వేసి అవి తయారు చేసి తాగండి. అల్లంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి రోగాల నుంచి మనల్ని రక్షిస్తాయి. ముఖ్యంగా అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్కను కూడా టీ, కాఫీలలో కలిపి సేవించవచ్చు. దీన్ని మరిగించాల్సిన పనిలేదు. కాస్త పొడి వేసుకుని కలిపి తాగినా చాలు, ప్రయోజనం ఉంటుంది. దాల్చిన చెక్కలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. కనుక ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

పుదీనా ఆకులు..: పుదీనా ఆకులను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తాగవచ్చు. పుదీనా ఆకుల్లో మెంథాల్ ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు దోహదం చేస్తుంది. వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తుంది. పుదీనాను తీసుకుంటే జీర్ణక్రియ సైతం మెరుగు పడుతుంది.జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనంలభిస్తుంది. ఆయుర్వేద పరంగా తులసికి ఎంతో ప్రాధాన్యత ఉంది. తులసి ఆకుల్లో మన రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు ఉంటాయి. కనుక టీ లేదా కాఫీలో తులసి ఆకులను వేసి మరిగించి తాగవచ్చు. ఈ పానీయాలను సేవిస్తే రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే గులాబీ పువ్వుల రెక్కలతోనూ టీ, కాఫీ తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా చూస్తాయి.

యాలకులు..: యాలకులతోనూ టీ లేదా కాఫీ తయారు చేసి తాగవచ్చు. ఈ పానీయాలు ఇలా చేస్తే ఎంతో రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. అలాగే సోంపు గింజలను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తీసుకోవచ్చు. వీటిల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగు పరుస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పెరుగుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇలా పలు రకాల మసాలా పదార్థాలను మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వేసి మరిగించి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

వేసవిలో రోజూ తేనెను తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



అన్ని కాలాల్లాగే వేసవి కాలంలోనూ మనకు అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలను తినకూడదు. ఒక వేళ తింటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా అసిడిటీ, కడుపులో మంట వస్తుంటాయి. ఇవే కాకుండా పలు ఇతర అనారోగ్య సమస్యలు కూడా మనకు వేసవిలోవస్తుంటాయి. అందువల్ల ఈ సీజన్‌కు తగినట్లుగా మనం ఆహారాలను తింటూ ఉండాలి. మనం తినే ఆహారాలు మన ఆరోగ్యాన్ని పరిరక్షించేవి కూడా అయి ఉండాలి. దీంతో ఓవైపు అనారోగ్య సమస్యలను తప్పించుకుంటూనే మరోవైపు పోషకాలను కూడా పొందవచ్చు. ఇక వేసవిలో తీసుకోవాల్సిన ఆహారాల్లో తేనె కూడా ఒకటి. వేసవిలో మన శరీరం సహజంగానే వేడికి గురవుతుంది. దీని బారి నుంచి తప్పించేందుకే కాక ఈ సీజన్‌లో తేనెను తీసుకోవడం వల్ల మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

చర్మ సంరక్షణ..: వేసవి కాలంలో రోజూ తేనెను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. తేనె మన శరీరాన్ని చల్లబరుస్తుంది. ఒక గ్లాస్ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే శరీరంలోని వేడి బయటకు పోయి శరీరం చల్లగా మారుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త పడవచ్చు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఉదయం ఈ నీళ్లను సేవిస్తే రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసట రాదు. నీరసం కూడా ఉండదు. ఇక ఈ సీజన్‌లో మన శరీరం పొడిబారిపోతుంది. కొందరికి చర్మం ఈ సీజన్‌లోనే పగులుతుంది. అలాంటి వారు తేనెను తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. తేనె చర్మానికి సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో చర్మం ఎల్లప్పుడూ తేమగా ఉంటుంది. పొడిబారదు, పగలదు. తేనెతో ఫేస్ ప్యాక్‌లు కూడా వేసుకోవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి.

నిద్రలేమి..: రాత్రి పూట మీకు నిద్ర సరిగ్గా పట్టడం లేదా.. అయితే తేనెను తీసుకుంటూ ఉంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. తేనెలో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. అందువల్ల తేనెను తీసుకుంటే ఇది మన శరీరంలో సెరొటోనిన్, మెలటోనిన్‌గా మారుతుంది. ఇది నిద్రను ప్రోత్సహించే హార్మోన్. కనుక రాత్రి పూట తేనెను తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర వస్తుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల తేనె మనల్ని బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గేలా చేస్తుంది.

అధిక బరువుకు..: తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని వాపులు, నొప్పుల నుంచి రక్షిస్తాయి. చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. దీంతో సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షణ లభిస్తుంది. తేనె వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా మారుతుంది. కోల్పోయిన ద్రవాను తిరిగి పొందుతుంది. వేసవిలో ఇది ఎంతో మేలు చేస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ తగలదు. అలాగే అధిక బరువును తగ్గించడంలోనూ తేనె అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే గోరు వెచ్చని నీటిని ఒక గ్లాస్ తీసుకుని అందులో రాస్త తేనె వేసి కలిపి తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. గొంతు సమస్యలు ఉన్నవారు తరచూ తేనెను తీసుకుంటుంటే సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేసవిలో తేనెను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

తక్షణ శక్తికి చెరకు రసం



కూల్‌డ్రింక్స్‌కి బదులు చెరకు రసం తాగితే ఎంతో మేలు. చెరకు రసం అలసట, నిస్సత్తువను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది. చెరకులో పిండిపదార్థాలు, ఫైబర్, పొటాషియం, జింక్, ఫాస్ఫరస్, క్యాల్షియం, ఐరన్ లాంటి మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్-ఎ, బి, సి కూడా మెండుగా ఉంటాయి. దీంతో చెరుకు రసం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో ప్రొటీన్ స్థాయిలు పెరుగుతాయి. %-% మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే క్రమం తప్పకుండా చెరకు రసం తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులోని ఫ్లేవనాయిడ్స్, యాంటీఆక్సిడెంట్లు, ఇతర ఫెనోలిక్ కాంపౌడ్స్ వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి.

చెరకు రసం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

ఎక్కువ వద్దు: అయితే కొంతమంది చెరకురసం ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఎక్కువగా తాగుతారు. ఒకేసారి రెండు గ్లాసుల కంటే ఎక్కువ చెరకు రసం తాగితే.. ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదం ఉంది.చెరకు రసం అధికంగా తీసుకోవడం వల్ల విరేచనాలు, మలబద్ధకం, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే 20 నిమిషాల కంటే ఎక్కువసేపు నిల్వ ఉంచింది తాగకూడదు. ఒకవేళ తాగితే శరీరానికి మంచిది కాదు. నిల్వ ఉన్న చెరుకురసం ఆక్సీకరణ చెంది, కడుపు నొప్పి, వాంతులు, కళ్లు తిరగడం వంటి సమస్యలకు కారణమవుతుంది. కాబట్టి తాజాగా చేసిన చెరకు రసం తాగడం మంచిది. చెరకు రసంలో పొలికోసనాల్ అధికంగా ఉంటాయి. పొలికోసనాల్ అధికంగా ఉండటం వల్ల నిద్రలేమి సమస్య వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్య ముదిరితే..

మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. చెరకు రసంలో కేలరీలు, చక్కెర పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువగా తీసుకుంటే బరువు త్వరగా పెరుగుతారు. బరువును అదుపులో ఉంచుకోవాలంటే.. రోజుకు ఒక గ్లాసు చెరకు రసం మాత్రమే తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చెరకులో ఉండే పొలికోసనాల్ రక్తాన్ని పలుచగా చేస్తాయి. దీని వల్ల రక్తం గడ్డకట్టదు.

రోజూ కొబ్బరినూనెను తీసుకుంటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

కొబ్బరినూనెను చాలా మంది జుట్టు సంరక్షణ కోసం ఉపయోగిస్తుంటారు. కొబ్బరినూనె శిరోజాలకు ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరినూ నెను రాయడం వల్ల జుట్టు మృదువుగా మారుతుంది. కాంతివంతంగా తయారవుతుంది. శిరోజాలు సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుంటాయి. చుండ్రు తగ్గుతుంది. జుట్టు చివర్లు చిట్లిపోవడం నుంచి బయట పడవచ్చు. శిరోజాలకు చక్కని పోషణ లభించి ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. అయితే వాస్తవానికి కొబ్బరినూనె మనకు కేవలం శిరోజాల సంరక్షణకే కాదు, పలు ఇతర ఆరోగ్య ప్రయోజనా లకు కూడా పనిచేస్తుంది. కొన్ని ప్రాంతాల వాసులు కొబ్బరినూనెను సేవిస్తుంటారు. కొబ్బరినూనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కొబ్బరినూనెను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందవచ్చు. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు. అన్ని రకాల చర్మ సమస్యలకు..: బాగా పండిన కొబ్బరి నుంచి నూనెను తీస్తారు. కొబ్బరికాయలు వాస్తవంగా చెప్పాలంటే పండ్ల జాతికి చెందుతాయి. కొబ్బరి నూనె చర్మాన్ని సహజసిద్ధంగా తేమగా మారుస్తుంది. మీరు రోజూ తినే ఆహారంలో ఒక టీస్పూన్ కొబ్బరినూ నెను చేర్చుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తయారు చేసిన కొబ్బరినూనెలో పోషకాలు అధికంగా ఉంటాయి. రిఫైన్ చేయబడిన కొబ్బరినూనెను ఉపయోగించకూడదు. కొబ్బరినూనెలో యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఈ నూనెలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. కొబ్బరినూనె యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబి యల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల కొబ్బరినూనెను వాడితే అన్ని రకాల చర్మ సమస్యలు తగ్గుతాయి.

పోషకాలు అధికం..: శిరోజాల సంరక్షణకు కొబ్బరినూనె ఎంతో ఉపయోగపడుతుంది. కొబ్బరినూనెను వాడితే జుట్టుకు కలిగే నష్టాన్ని నివారించవచ్చు. దంతాలు, చిగుళ్ల సంరక్షణకు కూడా కొబ్బరినూనె పనిచేస్తుంది. 1 టేబుల్ స్పూన్ (11 గ్రాములు) కొబ్బరినూనె ద్వారా సుమారుగా 99 క్యాలరీల శక్తి లభిస్తుంది. 11 గ్రాములు కొవ్వు, 9.5 గ్రాముల శాచురేటెడ్ కొవ్వులు, 0.7 గ్రాముల మోనో అన్‌శాచు రేటెడ్ కొవ్వులు, 0.2 గ్రాముల పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలకు కొబ్బరినూనె అద్భుతంగా పనిచేస్తుంది.



గుండె ఆరోగ్యానికి..: రోజూ రాత్రి పూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ కొబ్బరినూనెను సేవిస్తుండాలి. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో మరుసటి రోజు సుఖ విరేచనం అవుతుంది. జీర్ణాశయంలో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. పెద్ద పేగు శుభ్రంగా మారుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. అలాగే కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ, అజీర్తి ఉండవు. కొబ్బరినూనెలో ఉండే అన్ శాచురేటెడ్ కొవ్వులు కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు పనిచేస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఈ నూనె ఎంతగానో పనిచేస్తుంది. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇలా కొబ్బరినూనెను తీసుకుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.



పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచే ఔషధం ఇది..

అరటి పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటారు. ధర కూడా తక్కువగానే ఉంటుంది. అరటి పండ్లలోనూ అనేక వెరైటీలు ఉంటాయి. అయితే కేవలం అరటి పండ్లే కాదు.. అరటి పువ్వు కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అరటి పువ్వును కొందరు కూరగా వండుకుని తింటుంటారు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది. అరటి పువ్వులో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. అరటి పువ్వును ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, జింక్ సమృద్ధిగా ఉంటాయి.

కంటి చూపు సమస్యకు..: అరటి పువ్వులో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్ల సమస్యలను తగ్గిస్తుంది. కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అరటి పువ్వులో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తుంది. ఈ పువ్వులో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని రక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. అరటి పువ్వులోని విటమిన్ ఇ పురుషులకు ఎంతో మేలు చేస్తుంది. తరచూ అరటి పువ్వును తింటే పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. శృంగారంలో చురుగ్గా పాల్గొంటారు. ఒత్తిడి, ఆందోళన, నీరసం, అలసట తగ్గుతాయి.

ఎముకల ఆరోగ్యానికి..: అరటి పండు కన్నా అరటి పువ్వులోనే పొటాషియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్త ప్రసరణ సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు తరచూ అరటి పువ్వును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అరటి పువ్వులో ఉండే క్యాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పువ్వులోని మెగ్నిషియం కండరాల పనితీరుకు సహకరిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తరచూ అరటి పువ్వును తింటే మేలు జరుగుతుంది. అరటి పువ్వులో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ పువ్వులోని జింక్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శిరోజాలు, గోర్లకు సంరక్షణను అందిస్తుంది.

జీర్ణ వ్యవస్థకు..: అరటి పువ్వులో క్వర్సెటిన్, కాటెకిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులురాకుండా అడ్డుకోవచ్చు. అరటి పువ్వులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అరటి పువ్వును తరచూ తింటే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. ఈ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌లెవల్స్‌నతగ్గిస్తాయి. టైప్ 2 డయా బెటిస్ ఉన్నవారు తరచూ ఈ పువ్వును కూరగా వండుకుని తింటే ఎంతో మేలు జరుగుతుంది. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉం టుంది. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారికి కూడా ఈ పువ్వు ఎంతో మేలు చేస్తుంది. దీంతో రక్త నాళాల్లో ఉండేఅడ్డంకులుతొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.ఇలాఅరటి పువ్వుతోఅనేకలాభాలను పొందవచ్చు.

ఎస్టేట్ అధికారి ఐలయ్యపై విచారణ చేపట్టి.. చర్యలు తీసుకోవాలి.. : బిఆర్ఎస్

టీ.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

ఆధారాలన్నీ జీఎంకు పంపిస్తున్నాము చర్యలు చేపట్టాలి రామగిరి బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు శెంకేషి రవీందర్.. పెద్దపెల్లి జిల్లా రామగిరి సింగరేణి ఆస్తులు అన్యాక్రాంతానికి బాధ్యుడైన అర్జీ-3 ఎస్టేట్ అధికారి ఐలయ్యపై విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం సెంటినరీకాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక అధికార పార్టీ నాయకుని అండతో విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నాడని ఆయన ఆరోపించారు. ఒకవైపు సంస్థ భూములు కబ్జాకు గురవుతుంటే సంరక్షించాల్సిన అధికారి తనకు సంబంధం లేదన్నట్టుగా బాధ్యతరాహిత్యంగా మాట్లాడుతున్నా జీఎం ఆయనకు పత్తాసు పలకడం సబబు కాదన్నారు. పాత పీనల్ రెంట్ రిసిప్ట్ లను అడ్డం పెట్టుకుని కొత్తగా టేలాలు వేయిస్తున్నారని, తమ వద్ద ఆధారాలున్నట్లు తెలిపారు. ఆరోపణలు ఎదురుకుంటున్న అధికారి తన నిజాయితీని నిరూపించుకోవాల్సింది పోయి తమ నాయకుని పేరు తీయడం చూస్తుంటే ఆయనకు అధికార పార్టీకి ఉన్న సంబంధాలు బట్టబయలవుతున్నాయని తెలిపారు. తమవద్ద ఉన్న ఆధారాలను జీఎం, విజిలెన్స్ తో పాటు డైరెక్టర్ పా, సీ అండ్ ఎండీకి మెయిల్ చేస్తున్నామని తక్షణం విచారణ జరిపి చర్యలు చేపట్టాలని



ఆయన డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఐలయ్య బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కొత్తగా ఎన్ని నిర్మాణాలు జరిగాయి, ఎన్ని టేలాలు వేశారు, వకీల్ పల్లి చర్చి పక్క భూమి కబ్జాకు కారకులెవరు అని కూలంకశంకంగా విచారణ జరపడంతో పాటు పాత పీనల్ రెంట్ రిసిప్ట్ లను ఎవరికి బదళాయించారు అనే విషయంపై దృష్టి పెట్టి బాధ్యుడైన ఐలయ్యపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీఎం మధుసూదన్ గుడ్డిగా ఐలయ్యకు వంతపాడటం మానుకోవాలని సంస్థ ఆస్తుల పరిరక్షణలో జరిగిన అవినీతికి బాధ్యత వహించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, నాయకులు దామెర శ్రీనివాస్, బొంకూరి పోశం, కృష్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాదాటి మాణిక్యమ్మకు ఘనంగా నివాళులర్పించిన మంథని రెడ్డి సంఘం..

టీ.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్య పల్లె గ్రామానికి చెందిన మంథని ప్రముఖ సీనియర్ న్యాయవాది మాదాడి ప్రభాకర్ రెడ్డి సతీమణి మాదాడి మాణిక్యమ్మ (90) ఇటీవల హైదరాబాద్ పట్టణంలో మరణించగా వారి కుటుంబాన్ని మంథని రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలు అక్షంతలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపం తెలియజేసిన మంథని రెడ్డి సంఘం నాయకు లు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు ఎమ్మెస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పెండ్రు రమాదేవి సురేష్



రెడ్డి రెడ్డి సేవ సంఘం పాలకవర్గ సభ్యులు మరియు తంసప్ సత్తిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ సభ్యుడు లంబు ప్రభాకర్ రెడ్డి, రెడ్డి సంఘం మహిళలు పాల్గొన్నారు

మనవడి పుట్టిన రోజు వృద్ధాశ్రమంలో బట్టలు పంపిణీ చేసిన తాత కొమురవెల్లి రామ్మూర్తి..





ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

హంగులు ఆర్భాటాలకు పోకుండా పుట్టినరోజు కొంతమంది పేదలకైన సహాయం అందించాల నే గొప్ప లక్ష్యంతో సుల్తానాబాద్‌కు చెందిన ప్రముఖ రైస్ మిల్ ల వ్యాపారవేత్త , సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి సత్తెమ్మ దంపతుల మనవడు శ్రీశాంక్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని మార్కండేయ కాలనీలో గల ప్రభుత్వ వృద్ధాశ్రమంలో ఉన్న పేదవారికి బట్టలు అందజేశారు, ఇందులో ప్రత్యేకత ఏమిటంటే ముందుగానే అందులో ఉంటున్న వృద్ధుల కు పాయింట్ షర్టు కుట్టించేందుకు కొలతలు తీసుకొని అందించడం చాలా గొప్పతనం, వృద్ధాశ్రమంలో పురుషులు, మహిళలు శ్రీశాంక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి , రామ్మూర్తి సత్తమ్మ దంపతుల తో పాటు వారి కుమారుడు కోడలు రాజేష్ ప్రియాంక దంపతుల కు, వీరి కుమారులు శ్రీశాంక్ , శ్రేయాంక్ లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా కొమురవెల్లి రామ్మూర్తి సత్తమ్మ దంపతులు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు ఆర్భాటంగా నిర్వహించుకోవడం కంటే అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ లక్ష్మి , వృద్ధాశ్రమం కో..ఆర్డినేటర్ గట్టు స్వామి, నరేష్ , క్యాడర్ సిబ్బంది పాల్గొన్నారు.

కమలాపూర్‌లో ఎస్ఆర్ యూనివర్సిటీ మెగా కిసాన్ మేళా..





ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

హనుమకొండ జిల్లా కమలా పూర్ మండలంలోని రైతు వేదికలో ఎస్ఆర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మెగా కిసాన్ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు,యువ నాయకుడు విష్ణు రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ఈ సంద ర్భంగా రైతులకు ఉపయోగపడే జాన్ డీర్ నూతన మోడల్ ట్రాక్టర్‌ను ఆయన ప్రారంభించా రు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతికత, వ్యవసాయ యంత్ర పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిం చారు.ఎస్ఆర్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు రైతులతో నేరుగా మాట్లాడి ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం, వ్యవసాయంలో సాంకేతికత వినియోగం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, ఎస్ఆర్ యూనివర్సిటీ అధ్యాపకులు, వ్యవసాయ విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి పరామర్శ..

(శ్రీహరి, ప్రత్యక్ష సాక్షి, వేములవాడ)

వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్తలు నగుబోతు రవీందర్, విష్ణు,రఘు యొక్క మాతృమూర్తి నగుబోతు జగదాంబ అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట



మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు నరాల శేఖర్,కనికరపు రాకేష్, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, నామాల లక్ష్మీరాజ్యంలు ఉన్నారు.

పేదల ఇళ్ల కూల్చివేతను వెంటనే నిలిపివేయాలి..

హైకోర్టు స్టే ఉన్నా.. ఇళ్లను కూల్చడం కోర్టు ధిక్కరణే.. మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి

సాయి.... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) హనుమకొండ జిల్లా కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మర్రి యాదవ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భద్రకాళి ఆలయం వెనకాల ఉన్న చరబండ్ల రాజుల కాలనీ వాసుల సమస్యలను ప్రస్తా విస్తూ పేదలు, దళితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుస రిస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండించారు.కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ,భద్రకాళి ఆలయం వెనకాల ఉన్న చరబండ్ల రాజుల కాలనీ వాసులే తమ సమస్యల పరిష్కారం కోసం బండలు కొట్టి దారి ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా అక్కడ నివసిస్తున్న పేద ప్రజల ఇళ్లను అక్రమంగా కూల్చివేయడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే దళితు లు, పేదలపై దాడులకు పాల్ప డుతోందని విమర్శించారు. ఎన్నికల ముందు దళితులకు ఎన్నో హామీలు ఇచ్చి, అధికా రంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పక్కన పెట్టి మోసం చేసిందని ఆరోపించారు. ఇంది రమ్మ రాజ్యం తీసుకొస్తామని చెప్పుకునే కాంగ్రెస్ నాయకు లు..నిరుపేదల ఇళ్లను కూల్చి వేస్తూ ఏ రకమైన రాజ్యాన్ని తీసుకొస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి" అని మర్రి యాదవ రెడ్డి ప్రశ్నించారు.

ప్రజలు ఓటు వేసి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించినప్పుడు వారి సమస్యలను పరిష్కరిం చాల్సిన బాధ్యత ప్రజాప్రతి నిధులపై ఉంటుందని, అందు కు భిన్నంగా పేదలపై కఠినంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు.హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ ఇళ్లను కూల్చి



వేయడం జరిగితే అది తీవ్ర మైన అంశమని, కోర్టు ఆదేశా లను ఉల్లంఘించడం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని అన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో ఉన్న సమయం లో పేదల ఇళ్లపై, దళితులపై ఇలాంటి అరాచకాలు ఎప్పుడైనా జరిగాయా? అని ప్రశ్నించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల జీవితాల్లో భయాందోళ నలు పెరిగాయని విమర్శిం చారు.నిరుపేదలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారినే ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, బాధిత కుటుంబా లకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి తరఫున పోరాడుతుందని స్పష్టం చేశారు.

అలాగే నాయిని రాజేందర్ రెడ్డి ప్రమేయంతోనే అక్రమ కేసులు నమోదు చేశారనే ఆరోపణలు వస్తున్నా యని, ఈ వ్యవహారం పై సమగ్ర విచారణ జరిపించాలని మర్రి యాదవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, ఉడుతల సారంగపాణి,పార్టీ సీనియర్ నేతలు పులి రజనీకాంత్, రామ్మూర్తి, మరియు తదితరులు పాల్గొన్నారు.

27వ స్నాతకోత్సవంలో బంగారు పతకం అందుకున్న మద్దెల ప్రశాంత్..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణం విద్యానగర్‌లోని రాజన్నల వాడకు చెందిన మద్దెల విజయలక్ష్మి, కీర్తిశేషులు నాగయ్య యాదవ్ దంపతుల కుమారుడు మద్దెల ప్రశాంత్, డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించిన 27వ స్నాతకోత్సవంలో బంగారు,పతకం అందుకున్నారు. హైదరాబాద్‌లోని విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని, భవనం వెంకట్రామ్ ఆడిటోరియంలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రశాంత్ ఈ బంగారు పతకాన్ని అందుకున్నారు. బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులోని అన్ని సబ్జెక్టులను ఒకేసారి పూర్తి చేసి, ప్రథమ శ్రేణిలో అత్యధిక మార్కులు సాధించినందుకు ప్రశాంత్‌కు ఈ బంగారు పతకం లభించిందని. ప్రస్తుతం ఆయన కేంద్ర ప్రభుత్వ శాఖలో గెజిటెడ్ అధికారి హోదాలో ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

ప్రశాంత్‌కు ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. పెద్ద అన్నయ్య హైకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తుండగా, మరో అన్నయ్య హైదరాబాద్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తండ్రి కీర్తిశేషులు నాగయ్య యాదవ్ సింగరేణి సంస్థలో కోల్ ఫిల్లర్‌గా పనిచేసేవారు. తండ్రి మరణానంతరం కుటుంబ బాధ్యతలను తల్లి మద్దెల విజయలక్ష్మి భుజాన వేసుకున్నారు. చిన్న దుకాణాన్ని నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించడంతో పాటు, తన పిల్లలను కష్టపడి చదివించారు. తల్లి అందించిన ప్రోత్సాహం, పట్టుదల ప్రశాంత్ విద్యాభ్యాసంలో కీలక పాత్ర పోషించాయిని,సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ప్రశాంత్, కుటుంబ పరిస్థితులను అధిగమిస్తూ విద్యపై దృష్టి సారించారు. వృత్తిపరమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడం కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు గర్వకారణంగా నిలిచింది. విద్యపై ఆసక్తి, కష్టపడే తత్వం, వృత్తిపరమైన బాధ్యతలతో పాటు ఉన్నత విద్యను కొనసాగిస్తూ సాధించిన ఈ విజయం యువతకు,స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ప్రశాంత్ భవిష్యత్తులో విద్య, వృత్తి రంగాల్లో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు.

సింగరేణి పాఠశాలలో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిఎం



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి కళ్యాణిఖని సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం, ఏకాగ్రత విద్యాభ్యాసాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో నిర్వహిస్తున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని జీఎం యన్. రాధాకృష్ణ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం యన్. రాధాకృష్ణ విద్యార్థులతో,మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం తీసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండటంతో పాటు పాఠాలపై ఏకాగ్రతతో దృష్టి సారించి మెరుగ్గా చదువుకోవడానికి ఎంతో దోహదపడుతుందని విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి సమతుల్యమైన ఆహారం ఎంతో అవసరమని జిఎం వివరించారు.జిఎం పాఠశాలను,సందర్శించి, త్వరలో నిర్వహించనున్న స్కూల్ డే గోల్డెన్ జూబ్లీ వేడుకలను దృష్టిలో ఉంచుకొని పాఠశాల తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు.

పాఠశాల పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు అవసరమైన అభివృద్ధి, మరమ్మతు పనులను త్వరితగతిన చేపట్టాలని సివిల్ విభాగం అధికారి నవీన్ కు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ అశోక్ మాట్లాడుతూ ప్రత్యేకంగా సింగరేణి హైస్కూల్, మందమర్రిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను కూడా శరవేగంగా పూర్తి చేయాలని జి ఎం రాధాకృష్ణ ను కోరారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు పాఠశాల మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని జీఎం దృష్టికితీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ జె.పురుషోత్తం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, పాఠశాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

భూ భారతి రీసర్వేపై పోతారంలో తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి అవగాహన..

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

భూ భారతి రీసర్వే ద్వారా భూ వివరాలను పక్కాగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పోతారం గ్రామంలో భూ భారతి రీసర్వే కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏడీ సోమేశ్వర్‌రావు రీసర్వే ప్రక్రియ, భూముల హద్దుల నిర్ధారణ, పట్టా పాస్‌బుక్‌ల ప్రాముఖ్యతపై వివరించారు. భూ వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా సర్వేయర్లు క్షేత్రస్థాయిలో రీసర్వే నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. రీసర్వే సమయంలో గ్రామస్తులు అధికారులకు సహకరించి తమ భూములకు సంబంధించిన వివరాలను



సరిచూసుకోవాలని తహసీల్దార్ సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చరణ్, సర్వేయర్లు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com